RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
ఆదివారం 11 నవంబర్ 2024
quicktodaynews.com


# ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు

## కొనుగోలు నిలిపివేసిన మిల్లర్లు.. ఆందోళనకు దిగిన రైతులు

**వేములపల్లి, నవంబర్10 (క్విక్ టుడే న్యూస్) :** వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ రైస్ మిల్లుల సమీపంలో రహదారి పై బారులు తీరిన ధాన్యం టాక్టర్లు. ఖరీదు లేదని కొనుగోలు నిలిపివేసిన మిల్లర్లు. ఎరుపు రంగు ధాన్యానికి (పూజ) 2320 రూపాయలు, తెలుపు రకం (చింట్లు) ధాన్యానికి 2400 రూపాయల ధర నిర్ణయించిన ఎమ్మెల్యే. మిల్లులను సందర్శించి కొనుగోళ్ళ ను పరిశీలించి వెళ్లిన మరుక్షణం నుండి ఖరీదు నిలిపివేసిన మిల్లర్లు. ఎమ్మెల్యే ఆదేశాలు బెకతార్ చేసిన మిల్లు యజమానులు. ఆందోళన చెందుతున్న అన్నదాతలు. రైస్ మిల్లుల ఎదుట రైతులు ఆందోళన. మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ అద్దంకి నార్కెట్పల్లి రహదారుల పై రాస్తారోకో. రైతుల ఆందోళనతో రహదారుల పై భారీగా నిలిచిపోయిన వాహనాలు, రైస్ మిల్లర్స్ సిండికేట్ గా ఏర్పడి ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ ఆరోపణ, మద్దతు ధర కల్పించి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసిన రైతులు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అనంతపురం, నవంబర్ 10 (క్విక్ టుడే న్యూస్):** ఎస్ఎస్ బీఎన్ హై స్కూల్ లో నిర్వహించిన 2007–08 ఎనిమిది బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం అట్టహాసం నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం ఎస్ఎస్ బీఎన్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి  పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు, ప్రస్తుత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ... మీ విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఈరోజు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహణ అంటే ఎంతో కష్టంతో కూడుకున్న పని. అలాంటి పనిని విద్యార్థులు ఎంతో సమయాన్ని వెచ్చించి... అందరిని కలపాలనే ఆకాంక్షతో నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. మేం విద్యను నేర్పిన విద్యార్థులు తమ కళ్ళముందే ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడడం మాకు ఎంతో ఆనందపరిచే విషయం అన్నారు. అదేవిధంగా మీ పూర్వ విద్యార్థులు అందరూ కలిసి మీ బ్యాచ్లో అత్యంత ఆర్థికంగా, అనారోగ్యపరంగా ఇబ్బంది పడుతున్న మిత్రులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. చివరిగా విద్యార్థుల ఆత్మీయ పలకరింపులు, సాంస్కృతి కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.